www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## ఏటీఎంలో చోరీ యత్నం



2

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 273 | బుధవారం | 05- 03 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4


## 1,891కోట్ల బకాయిలు చెల్లించండి

- 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి అనుమతులు పునరుద్ధరించండి
- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్‌రెడ్డి వినతి
- మహిళా సమాఖ్యలకు బస్సులు అద్దెకు ఆర్టీసీకి.. బస్సుపై నెలకు రూ.77,220 రాబడి
- కొనుగోలుకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వనున్న ప్రభుత్వం
- ఈ నెల 8న తొలి విడతగా 150 బస్సుల ప్రారంభం



తొలిఅడుగు, హైదరాబాద్ : పౌర సరఫరాల శాఖకు సంబంధించి తెలంగాణకు రావాల్సిన రూ.1,891 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని కేంద్ర ఆహార, పౌర సరఫరాలు, పునరుత్పాదక ఇంధన వనరుల శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రితోపాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కలిశారు. ప్రహ్లాద్ జోషి నివాసంలో ఉదయం, సాయంత్రం రెండుసార్లు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 2014-15 వానాకాలం సీజన్‌లో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు రూ.1,468.94 కోట్లు రావాల్సి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. పదేళ్లుగా ఇవి పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. అప్పట్లో అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని చెప్పారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్‌లో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకుని రూ.343.27 2

## కృష్ణా జలాల కోసం ఆంధ్రాకు తమిళనాడు అధికారులు



తొలిఅడుగు, చెన్నై: నగర ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేలా కృష్ణ జలాల నిర్వహణ రుసుము చెల్లించేందుకు రాష్ట్ర అధికారులు త్వరలో ఆంధ్ర రాష్ట్రం వెళ్లనున్నారు. రాజధాని నగరం చెన్నై ప్రజల దాహార్తి తీర్చేలా నదీజలాల ఒప్పందంలో భాగంగా ఆంధ్ర రాష్ట్రం కండలేరు డ్యాం నుంచి ప్రతి ఏడాది 12 టీఎంసీల నీటిని విడుదల చేయాల్సి 2

## మళ్లీ ఆయనకే బీజేపీ పగ్గాలు



తొలిఅడుగు, పాట్నా: బీహార్ బీజేపీ అధ్యక్షుడిగా ఆ పార్టీ మాజీ మంత్రి, సీనియర్ నేత దిలీప్ జైశ్వాల్ అధికారికంగా తిరిగి ఎన్నికయ్యారు. పార్టీ బీజేపీ కౌన్సిల్ ఇన్‌చార్జి మనోహర్ లాల్ కట్టార్ మంగళవా రంనాడు ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ ఏడాది అక్టోబర్- 2


## ఈ పాపం జగన్‌దే



తొలిఅడుగు, అమరావతి : రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల అంశాన్ని మండలి ప్రశ్నోత్తరాల్లో వైసీపీ సభ్యులు ప్రస్తావించారు. దీనికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమాధానమిచ్చారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచలేదని, 2

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

### రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9 లక్షల మందికిపైగా విద్యార్థులు



తొలిఅడుగు, హైదరాబాద్ : ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసింది. మొదటి సంవత్సరం పరీక్షలు మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 2

## మహిళలకు అద్దె బస్సులు



తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్రంలోని మహిళా సమాఖ్యలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా సమాఖ్యల నుంచి ఆర్టీసీ బస్సుల ను హైర్ చేసుకోనుంది. తొలి విడత 150 మండల సమాఖ్యలకు ఒక్కో బస్సు చొప్పున కేటాయిస్తూ ప్రభుత్వం ఇవాళ 2

### బెదిరింపులాతో రాజీనామాలు చేయించడం

## విద్యా వ్యవస్థకు కళంకం

### విచారణ జరగాలని.. వాస్తవాలు బయటకు రావాలని డిమాండ్



తొలిఅడుగు, అమరావతి : వీసీలను బెదరించిన వ్యవహారంపై ఏపీ శాసనమండలిలో రగడ చోటు చేసుకోవడంతో సభ వాయిదా పడింది. అనంతరం శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. వీసీల రాజనామాలపై దర్యాప్తు జరపమని రెండు రోజుల క్రితం కోరామని.. ఆధారాలు ఇవ్వాలని ప్రభుత్వం కోరిందన్నారు. అన్ని ఆధారాలు నేడు మండలి ముందుకి తీసుకొని వచ్చినట్లు తెలిపారు. గవర్నర్ నియమించిన వీసీలను ఉన్నత విద్యాశాఖ అధికారులు ఏ విధంగా రాజీనామాలు చేయమని చెపుతారని విచారణ 2

## కొత్త రేషన్ కార్డుల జారీకి ముహూర్తం ఖరారు

### తెలంగాణ వాసులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్





తొలిఅడుగు, హైదరాబాద్ : రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న తెలంగాణ వాసులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఉగాది నాటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించింది. ఆ క్రమంలో కొత్త రేషన్ కార్డు నమూనాను సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఫైనల్ చేశారు. లేత నీలి రంగులో ఈ కొత్త రేషన్ కార్డును తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే రేషన్ కార్డుపై సీఎం రేవంత్ రెడ్డితోపాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉండే విధంగా రేషన్ కార్డు నమూనాని ఖరారు చేశారు. ఇక రేషన్ కార్డుపై ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్న వారికి కూడా కొత్త కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 80 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వారందరికీ కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని

## తెలంగాణ ఫలితంపై ఉత్కంఠ



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో గెలుపు ఎవరనే ఉత్కంఠ వీడలేదు. ఇప్పటివరకు ఓట్లను కట్టలు కట్టారు. చెల్లని ఓట్లను తీసేసి, విజయానికి కావల్సిన కోటాను ఎన్నికల అధికారి నిర్ణయిస్తారు. ఆ తర్వాత ఓట్ల లెక్కింపు మొదలుపెడతారు. ఇక్కడ ఫలితం వెలువడటానికి మరో 24 గంటల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పోలింగ్ పూర్తైన తర్వాత బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గెలుస్తారనే ప్రచారం జోరుగా సాగింది. ఎన్నికల ప్రచారంలోనూ ఆయన పేరు గట్టిగా వినిపించింది. బ్యాలెట్ బాక్సులు తెరిచిచూస్తే మాత్రం ప్రసన్న హరికృష్ణ మొదటి ప్రాధాన్యత ఓట్లలో మూడో స్థానానికి పరిమితమయ్యే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి మొటి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లు రెండో ప్రాధాన్యత ఓటు ప్రసన్న హరికృష్ణకు వేసే అవకాశాలు ఎక్కువుగా ఉన్నాయి. ప్రసన్న హరికృష్ణ రెండో స్థానంలో ఉండి.. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల్లో ఒకరు 3వ స్థానంలో ఉంటే రెండో ప్రాధాన్యత ఓట్ల 2

# కృష్ణా జలాల కోసం ఆంధ్రాకు తమిళనాడు అధికారులు

**మొదటిపేజీ తరువాయి** కానీ, ఇప్పటివరకు ఒప్పందం మేరకు నీటిని విడుదల చేసిన దాఖలాలు లేవు. 2023-24వ సంవత్సరంలో 2.41 టీఎంసీలు, 2024-25వ సంవత్సరంలో 2 టీఎంసీల నీరు మాత్రమే విడుదల చేశారు. ఈ నీటిని పొందేందుకు, ప్రతి ఏడాది నిర్వహణ రుసుముగా రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు చెల్లిస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు 4 టీఎంసీల నీరు వదలాల్సి ఉండగా, ఇప్పటివరకు 2 టీఎంసీలు మాత్రమే అందింది. మిగిలిన 2 టీఎంసీల నీరు పొందితే, నగర ప్రజలకు వేసవిలో అంతరాయం లేకుండా తాగునీరు సరఫరా చేసే అవకాశముంది. అందువల్ల, ఆ నీటిని పొందేందుకు జలవనరుల శాఖ చర్యలు చేపట్టింది. ఆ శాఖ అధికారుల బృందం త్వరలో ఆంధ్ర రాష్ట్రానికి వెళ్లనుంది. ఆ సమయంలో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నిర్వహణ రుసుము చెల్లించనున్నట్లు చెన్నై మండల జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.

# మళ్లీ ఆయనకే బీజేపీ పగ్గాలు

**మొదటిపేజీ తరువాయి**

నవంబర్‌లో కీలకమైన బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో దిలీప్ జైశ్వాల్ ఎన్నిక ప్రాధాన్యత సంతరించుకుంది. బీజేపీలో "ఒక వ్యక్తికి ఒకే పదవి" నిబంధనకు అనుగుణంగా నితీష్ క్యాబినెట్‌లో కీలకమైన రెవెన్యూ, భూ సంస్కరణల మంత్రి పదవికి జైశ్వాల్ గత ఫిబ్రవరి 26న రాజీనామా చేశారు. నితీష్ కుమార్ తిరిగి ఎన్డీయేలోకి చేరడం ద్వారా బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో గత జనవరిలో నితీష్ మంత్రివర్గంలోకి జైశ్వాల్ వచ్చారు. డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి స్థానంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా గత జూలైలో జైశ్వాల్ బాధ్యతలు చెపట్టారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ ఫిబ్రవరి 25న పాట్నాలో సమావేశం అయింది. ఈ సమావేశానంతరం మంత్రి పదవికి రాజీనామా చేస్త్నుట్టు జైశ్వాల్ ప్రకటించారు.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం



**మొదటిపేజీ తరువాయి**

దాదాపు 9 లక్షల మందికిపైగా విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బాయిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. వీరి కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు1,532 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసింది. మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈసారి కూడా ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అంటే.. ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రానికి కాస్త ముందుగా చేరుకుంటే ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని బోర్డు అధికారులు విద్యార్థులకు సూచించారు. ఇక నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్య.. విద్యార్థులకు ఓఎంఆర్ పత్రాన్ని అందజేస్తారు. వీటిని విద్యార్థులు

# 1,891 కోట్ల బకాయిలు చెల్లించండి

**మొదటిపేజీ తరువాయి** కోట్లను విడుదల చేయాలని కోరారు. 2021 జూన్ నుంచి 2022 ఏప్రిల్ వరకు నాన్ నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (ఎన్ఎఫఎసఏ) కింద పంపిణీ చేసిన బియ్యానికి రూ.79.09 కోట్ల బకాయిలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) గడువును ప్రతినెలా కాకుండా కనీసం నాలుగు నెలలకు పొడిగించాలని కోరారు. అప్పుడే సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని అన్నారు. రాష్ట్రానికి పీఎం కుసుమ్ కింద గతంలో ఇచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి అనుమతులు పునరుద్ధరించాలని ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు గతంలో 4 వేల మెగావాట్లకు అనుమతులు ఇచ్చిన కేంద్రం.. తర్వాత దానిని వెయ్యి మెగావాట్లకు కుదించిందని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్తు ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. పౌర సరఫరాల శాఖకు సంబంధించి పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాలపై ప్రహ్లాద్ జోషితో చర్చించినట్లు తెలిపారు. సుమారు రూ.2 వేల కోట్లు కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సి ఉందని అన్నారు. బకాయిలు విడుదల చేయాల్సిందిగా కేంద్ర మంత్రిని కోరామన్నారు. అన్ని అంశాలపైనా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# విద్యా వ్యవస్థకు కళంకం

**మొదటిపేజీ తరువాయి** చేయమని చెప్పామన్నారు. అయితే ప్రభుత్వం తోక ముడుచుకొని వెళ్ళిందని విమర్శించారు. విచారణ చేయకుండా సవాల్ విసిరారని.. ఈ రోజు ఏమైందని ప్రశ్నించారు. సమాధానం చెప్పలేక దాబాయింపు, బుకాయింపులు, పరుష పదజాలంతో దూషణలు చేశారన్నారు. విచారణ జరగాలని.. వాస్తవాలు బయటకు రావాలని డిమాండ్ చేశారు. వీసీలు తప్పులు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. బెదిరింపులాతో రాజీనామాలు చేయించడం విద్యా వ్యవస్థకు కళంకమని ఎమ్మెల్సీ అన్నారు. వీసీలుగా క్వాలిఫైడ్ వాళ్ళను మాత్రమే నియమిస్తారని... దానికి ఒక కమిటి ఉందని తెలిపారు. వీసీలుగా క్వాలిఫైడ్ కానీ వాళ్ళని నియమిస్తే విచారణ జరపాలన్నారు. ఉన్నత విద్యా శాఖ ఆదేశాలతో రాజీనామా చేయాలని ఆదేశించారని.. అన్న దానిపై విచారణ జరపాలని అడుగుతున్నామన్నారు.

# తెలంగాణ ఫలితంపై ఉత్కంఠ

**మొదటిపేజీ తరువాయి** లెక్కింపు తర్వాత ప్రసన్న హరికృష్ణ గెలిచే అవకాశాలు ఉన్నాయి. అలా కాకుండా ప్రసన్న హరికృష్ణ మూడో స్థానంలో ఉంటే మాత్రం ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్ల బ్యాలెట్ పేపర్‌లో రెండో ప్రాధాన్యత ఓట్లను ఒకటి, రెండో స్థానంలో ఉన్న అభ్యర్థికి బదలాయిస్తారు. అలా జరిగితే అంజిరెడ్డి, నరేందర్ రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి.. ప్రసన్న హరికృష్ణకు రెండో ప్రాధాన్యత వేసిన హరికృష్ణ ఎలిమినేట్ అయ్యే అవకాశాలు ఉంటాయి. దీంతో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య గట్టిపోటీ ఉండే అవకాశం ఉంది. సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే పట్టభద్రుల ఎన్నిక కొంచెం డిఫరెంట్‌గా ఉంటుంది. ఓట్ల లెక్కింపులో తేడా ఉంటుంది. ఎమ్మెల్సీ ఎన్నికలో ఎంతమంది పోటీఉంటే అన్ని ఓట్లను ఒక ఓటరు వేయవచ్చు. అయితే వీటిలో ప్రాధాన్యత క్రమం ఉంటుంది. ఒకటో ప్రాధాన్యత ఒక అభ్యర్థికి మాత్రమే వేయాలి. ఆ తర్వాత క్రమసంఖ్య ప్రకారం 56 వరకు ఓట్లు వేయవచ్చు. తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తైన తర్వాత కోటా ఓట్లు రాకపోతే అతి తక్కువ ఓట్లు సాధించి చివరి స్థానంలో ఉన్న అభ్యర్థిని ఎలిమినేట్ చేసి, ఆ అభ్యర్థి బ్యాలెట్ పేపర్లలో రెండో ప్రాధాన్యత ఓటును పైనున్న అభ్యర్థులకు బదలాయిస్తారు. ఇలా కోటా ఓట్లు వచ్చే వరకు లెక్కింపు కొనసాగుతుంది. ఎప్పుడైతే కోటా ఓట్లు వస్తాయో.. అప్పుడు లెక్కింపు ప్రక్రియ ఆపి.. ఫలితాన్ని ప్రకటిస్తారు. 56 మంది పోటీలో ఉన్నప్పటికీ సాధారణంగా మూడు, నాలుగు స్థానాల్లో ఉండే అభ్యర్థుల ఎలిమినేషన్‌తోనే ఫలితం తేలే అవకాశం ఉంటుంది.

# కొత్త రేషన్ కార్డుల జారీకి ముహూర్తం ఖరారు

**మొదటిపేజీ తరువాయి** సీఎం రేవంత్ ప్రభుత్వం ఆదేశించారు. ఇంకోవైపు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలంటూ ఇప్పటికే ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో ప్రజలంతా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొనేందుకు మీ సేవలను క్యూ కట్టారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకానికి రేషన్ కార్డు తప్పని సరి కావడంతో.. వీటి కోసం దరఖాస్తు చేసుకొనే వారి సంఖ్య పెరుగుతోంది.

అదీకాక ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టింది. ఆ సర్వేలో సైతం కుటుంబ సభ్యుల ఆదాయం, ఇతర వనరులకు సంబంధించి కీలక సమాచారాన్ని నమోదు చేసింది. దీంతో రాష్ట్రంలోని ప్రజల ఆదాయంపై ప్రభుత్వానికి ఓ నిర్దిష్టమైన సమాచారం ఉంది. దాంతో దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే రేషన్ కార్డు అందించేలా రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో మార్చి 30వ తేదీ తెలుగు సంవత్సరాది.. ఉగాది. ఆ రోజున కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు సీఎం రేవంత్ రెడ్డి తన స్వహస్తాలతో శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఉండాలనే ఓ స్పష్టమైన లక్ష్యంతో రేవంత్ సర్కార్ వడి వడిగా అడుగులు వేస్తోంది.

# ఈ పాపం జగన్‌దే

పెంచబోదని స్పష్టం చేశారు. ఛార్జీల పెంపు

**మొదటిపేజీ తరువాయి** పాపం జగన్‌దేనని విమర్శించారు. ఐదేళ్లలో 9సార్లు పెంచి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు చేస్తున్నారని దుయ్యబట్టారు. పోలవరం ఎత్తును 41.15 మీటర్లకు కుదిస్తూ వైసీపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని మంత్రి నిమ్మల రామానాయుడు అసెంబ్లీలో ఆరోపించారు. జగన్ సర్కార్ ప్రాజెక్టును నిలిపేసిందని, డయాఫ్రంవాల్ కొట్టుకుపోయేలా చేసిందని విమర్శించారు. 2025 కల్లా పోలవరం ఎడమ కాలవ పనులు పూర్తిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తుకు నిర్మించి రాయలసీమ, ఉత్తరాంధ్రకు నీటిని తరలిస్తామని హామీ ఇచ్చారు. 'తల్లికి వందనం' పథకంపై మంత్రి నారా లోకేశ్ శాసనమండలిలో కీలక ప్రకటన చేశారు. త్వరలోనే ఈ పథకం గైడ్‌లైన్స్ విడుదల చేస్తామని ప్రకటించారు. పథకంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. మే నెలలో ఈ పథకాన్ని ప్రారంభిస్తామని, బడ్జెట్‌లో రూ.9407 కోట్ల కేటాయించినట్లు తెలిపారు. కాగా ఈ పథకం కింద 1-12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ప్రభుత్వం రూ.15,000 జమ చేయనుంది

# మహిళలకు అద్దె బస్సులు

**మొదటిపేజీ తరువాయి** ఒక్కో బస్సుకు ప్రతి నెలా ఆర్టీసీ రూ. 77, 220 చెల్లించనుంది. బస్సుల కొనుగోలు కోసం మహిళా సమాఖ్యలకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ ని ఇస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. తర్వాత రెండో దశలో మరో 450 మండల సమాఖ్యల నుంచి 450 బస్సులను హైర్ కు తీసుకోనుంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మహిళా సమాఖ్యల ద్వారా బస్సు లను ఆర్టీసీ అద్దెకు తీసుకోవడం ఇది దేశంలోనే తొలిసారి కావడం విశేషం.ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు అయ్యే ఖర్చు, వచ్చే ఆదాయం, నిర్వహణ ఖర్చు తదితర అంశాలన్నింటితో కూడిన సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి అధికారులు సమర్పించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు తుది నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ ఉంది. ఈ క్రమంలో మహిళా సంఘాలకు ఉపాధి కల్పించడంతోపాటు వారు కొనుగోలు చేసిన బస్సులను హైర్ చేసుకోవాలని ఆర్టీసీ



నిర్ణయించింది.

# ఏటీఎంలో చోరీ యత్నం

**తొలిఅడుగు : హైదరాబాద్ :** నగర శివారులోని మైలార్ దేవ్ పల్లి మధుబన్ కాలనీలో ఏటీఎం చోరీ యత్నం కేసులో ట్విస్ట్ చొటు చేసుకుంది. దుండగులు ఏటీఎం చోరీకి యత్నించిన సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఈ ఊహించని పరిణామంతో దుండగులు ఒక్కసారిగా అవాక్కయి.. అక్కడి నుంచి పరారయ్యారు. అయితే రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల ఎస్బీఐ ఏటీఎంలో చోరీ చేసిన దుండగులే ఈ చోరీకి యత్నించినట్లు తమ విచారణలో పోలీసులు గుర్తించారు. మైలార్ దేవ్ పల్లి కంటే 30 నిమిషాల ముందు రావిర్యాలలో ఏటీఎంను గ్యాస్ కట్టర్ సహాయంతో ధ్వంసం చేసి.. అందులోని రూ. 13 లక్షల నగదును ఈ దుండగులు ఎత్తికెళ్లారు. అనంతరం కార్లో పరారవుతూ.. మార్గమధ్యంలో మైలార్ దేవ్ పల్లిలోని ఎస్‌బీఐకు చెందిన ఏటీఎంలో చోరీకి విఫలయత్నం చేశారు. ఏటీఎంలలో సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించారు.



# లింగంపల్లి ఫ్లైఓవర్ కు ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టాలి

- కెసిఆర్ కృషితోనే లింగంపల్లిలో ఫ్లైఓవర్ నిర్మాణం
- బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి




తొలిఅడుగు, శేరిలింగంపల్లి: త్వరలో అందుబాటులోకి రానున్న లింగంపల్లి ఫ్లైఓవర్ కు తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరు పెట్టాలని బీఆర్ ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం నిరంతరం శ్రమించి ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం సాధించే వరకు మొక్కవోని దీక్షతో కృషి చేసారని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకంగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరును వెంటనే ప్రభుత్వం లింగంపల్లి ఫ్లైఓవర్ కు పెట్టాలన్నారు. తెలంగాణ మహనీయులను భవిష్యత్తు తరానికి తెలిసేలా ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. లింగంపల్లి ఫ్లైఓవర్ కు ప్రొఫెసర్ జయశంకర్ పేరును పెట్టాకే ప్రారంభించాలని వెల్లడించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పోరాటం చేస్తామని హెచ్చరించారు. నాడు సీఎంగా కెసిఆర్ చేసిన కృషి ఫలితంగా లింగంపల్లి ఫ్లైఓవర్ పనులు ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. కేంద్రంను ఒప్పించి లింగంపల్లి ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు ప్రయత్నం చేసారని రవీందర్ యాదవ్ అన్నారు. లింగంపల్లిలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ కు వెంటనే ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరును పెట్టి తెలంగాణపై తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరు పెట్టక పోతే పోరాటం తప్పదని రవీందర్ యాదవ్ హెచ్చరించారు.

# జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

- తెలంగాణ జనసేన నేతల పిలుపు
- తెలంగాణ లో పార్టీ భవిష్యత్తు కార్యాచరణకు అడుగులు






తొలిఅడుగు, కూకట్ పల్లి మార్చి06 : మార్చి 14వ తేదీన పిఠాపురం, చిత్రడలోని జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం నుండి జిల్లాల నాయకులు, నియోజకవర్గం నేతలు పార్టీ కార్యకర్తలు తరలి రావాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేమురి శంకర్ గౌడ్ కోరారు. దీనిలో భాగంగా నేడు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి లోని వైష్ణవి గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. 14వ తేదీన జనసేన నేతలు భారీ ఎత్తున తరలివచ్చి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ హోదాలో మొట్టమొదటిసారిగా జరుగుతున్న పార్టీ ఆవిర్భావ సభ ఇది అని చిత్రాడ సభ వేదికగా పార్టీకి సంబంధించిన పలు అంశాలను అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడిస్తారని ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీని బలోపేతం చేసేందుకు పవన్ కళ్యాణ్ సూచనలు చేయనున్నారని వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు నాయకులు సైతం సిద్ధంగా ఉండాలని వారు అన్నారు. తెలంగాణ ఇన్ ఛార్జి నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ జి హెచ్ ఎమ్ సి ప్రెసిడెంట్ రాదారాం రాజలింగం, ప్రచార కన్వీనర్ సాగర్, రాము తల్లూరి, యడమ రాజేష్, సంపత్ నాయక్, తెలంగాణ వీరమహిళ కావ్య, శిరీష, రామకృష్ణ, సతీష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.


# మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కార్యనిర్వహణ అధికారి : శోభారాణి



తొలి అడుగు, యాదాద్రి భువనగిరి, వలిగొండ మార్చి : 04 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మంగళవారం మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణ అధికారి శోభారాణి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆకస్మిక తనిఖీలు భాగంగా రికార్డ్స్ పరిశీలించారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్య 2025 – 26 సంవత్సరంలో చేపట్టబడు గ్రామ పంచాయతీలు, మండల యాక్షన్ ప్లాన్ తయారు గురించి వివరించారు. అనంతరం నాగారం గ్రామ పంచాయతీలోని పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డి , ఎంపీ ఓ, ఏఈ, కార్యాలయ పర్యవేక్షకులు, ఇబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ ధర్మపురి లక్ష్మీ నరసింహా స్వామి 24వ వార్షికోత్సవ కళ్యాణం

- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన వారు వాకిటి కొండల్ రెడ్డి లక్ష్మి దంపతులు
- పులిహోర ఏర్పాటు చేసిన వారు కొడితల అలివేలు అశోకు గుప్తా కుటుంబ సభ్యులు
- కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి





తొలి అడుగు, యాదాద్రి భువనగిరి వలిగొండ మార్చి : 04 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో వెలసిన శ్రీ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి కల్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య అంగరంగ వైభవంగా జరిగింది పండితుల ఆశీర్వచనాలు సన్నాయి వాయిద్యాల నడుమ అర్చక బృందం కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు మీడియాతో మాట్లాడుతూ కలియుగంలో ప్రతి మానవుడు ఎలాంటి పూజా కార్యక్రమాలు చేసిన భగవంతుని నామ స్మరణంతో చేయాలని కోరారు. కళ్యాణోత్సవానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, శ్రీ మత్స్యగిరిగుట్ట ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవ విగ్రహాలకు ఆలయ కమిటీ చైర్మన్ వాకిటి కొండల్ రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు గోవింద నామ స్మరణతో ఆలయం మార్మోగింది, అనంతరం కొడితాల అలివేలు అశోక్ గుప్తా దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు పులిహార ఏర్పాటు చేసినారు, గ్రామ యువకుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి, పులిపలుపుల రాములు గౌడ్,ఆలయ కమిటీ వైస్ చైర్మన్ సామ నర్సిరెడ్డి ధర్మకర్తలు వాకిటి గంగిరెడ్డి వాకిటి శ్రీనివాస్ రెడ్డి వాకిటి వెంకట్ రెడ్డి గుంటోజు యాదాచారి సామ నవీన్ రెడ్డి పిన్నింటి ధర్మారెడ్డి మాద సోమయ్య గౌడ్ ఆవుల అనిల్ యాదవ్ మీసాల కృష్ణ నాయకులు పులిపల్పుల రాములు గౌడ్ నరసింహ గ్రామ ప్రజలు యువకులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ కంపెనీల షేర్లలో ఇన్వెస్టర్లకు లాభాలు..!

తొలిఅడుగు డెస్క్ : ప్రభుత్వ రంగ కంపెనీల షేర్లు అంటేౠాఖ లు ఎల్లప్పుడూ ఆకర్షణీయమైన పెట్టుబడి అవకాశాలుగా పరిగణిస్తారు. ఎందుకంటే అవి స్థిరత్వం, డివిడెండ్ల ద్వారా క్రమం తప్పకుండా ఆదాయం వంటి అనేక మంచి అంశాలను కలిగి ఉంటాయి. ఈ కంపెనీలలో ప్రభుత్వం కనీసం 51 శాతం వాటాను కలిగి ఉంది. ఇది పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింత పెంచుతుంది. ఇక్కడ మనం 100 శాతం స్కోరు ఉన్న మూడు పీఎస్‌యూ స్టాక్‌ల గురించి తెలుసుకుందాం. ఇది పియోట్రోస్కీ స్కోర్. ఇది పెట్టుబడిదారులకు కంపెనీ ఆర్థిక స్థితి గురించి తెలుసుకోవడానికి సహాయపడే సాధనం. ఈ స్కోరు 0-9 మధ్య ఇస్తారు. 9 అంటే కంపెనీ ఆర్థిక పరిస్థితి బాగానే ఉందని అర్థం. 7 నుండి 9 మధ్య స్కోరు ఉన్న మూడు ౠాఖ స్టాక్‌ల పేర్లు చూద్దాం. ప్రత్యేకత ఏమిటంటే వాటి ధర రూ.100 కంటే తక్కువ. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర: దీని షేరు ధర రూ.47 వద్ద ఉంది. సోమవారం ఒక రోజు ముందు ఇది 1.2% లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.34,319.7 కోట్లు. ప్రెసిడెంట్ బహిరంగంగా 79.6% వాటాను కలిగి ఉన్న కొన్ని స్టాక్‌లలో ఇది ఒకటి. దీని పియోట్రోస్కీ స్కోరు 7: 2025 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం దాదాపు 19.4% పెరిగి రూ. 2,943.6 కోట్లకు చేరుకుంది. నికర లాభం 36% పెరిగి రూ.1,406.7 కోట్లకు చేరుకుంది. ఎన్‌బిసిసి (ఇండియా) లిమిటెడ్: దీని షేరు ధర రూ.74.5 వద్ద ఉంది. సోమవారం ఒక రోజు ముందు రోజు ఇది 2.2% పెరిగింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.19,883 కోట్లు. ఇందులో ప్రభుత్వ ఆధీనంలో ఉండే షేర్లు రాష్ట్రపతి పేరుపై వాటా 61.75% కలిగి ఉంటుంది. దీని పియోట్రోస్కీ స్కోరు 8: 2025 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 16.6% పెరిగి రూ.2,827 కోట్లకు చేరుకుంది. నికర లాభం 24.6% పెరిగి రూ.142 కోట్లకు చేరుకుంది. చీదీజజ (ఇండియా) లిమిటెడ్ అనేది భారత ప్రభుత్వ గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని నవరత్న సంస్థ. ఇది ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ, ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలలో పనిచేస్తుంది.

# యువతి వివాహానికి టేకు మంచాలను అందజేసిన బెంద్రం తిరుపతిరెడ్డి

తొలి అడుగు, ఇల్లంతకుంట, మార్చి 04 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లె గ్రామంలో పేద కుటుంబం ఒరుపుల కొమురయ్య యాదవ్–లక్ష్మీ ల కూతురు మౌనిక – అనిల్ కుమార్ యాదవ్ ల వివాహానికి పది వేల విలువ గల టేకు మంచాలు బిటిఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేయాడం జరిగింది. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా ఆడపడుచుల వివాహలకి సహాయాలు అందిస్తూనే వుంటామన్నారు. గ్రామాలలో యువకులు , సేవా ప్రతినిధులు సమాచారమాందించలన్నారు. ఈ శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు అనగోని యాదగిరి గౌడ్, పున్ని లింగయ్య, అనగోని అవినాష్, బండారి రాజు, గజ్జల శ్రీనివాస్, పత్రీ అంజయ్య , పున్ని ప్రశాంత్, కేశవేణి భూమెష్, బొంగోని శ్రీనివాస్, లింగంపల్లి హరీష్, హరీష్, పర్షరాములు, మహేందర్ తదితరులు పాల్గోని నూతన వధువును ఆశీర్వదించారు.



## ఓలా ఎలక్ట్రిక్‌లో వెయ్యి మందిపై వేటు..!

తొలిఅడుగు డెస్క్ ద్విచక్ర విద్యుత్ వాహనాల తయారీ దారు ఓలా ఎలక్ట్రిక్ మరోమారు ఉద్యో గులపై వేటుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ దఫా వెయ్యి మంది సిబ్బందికి ఉద్వాసన పలుకనుందని బ్లూమ్‌బర్గ్ ఓ నివేదికలో వెల్లడించింది. ఇందులో శాశ్వత, కాంట్రాక్టు ఉద్యోగులున్నారు. ప్రొక్యూర్‌మెంట్, కస్టమర్ రిలేషన్స్, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సహా పలు విభాగాల్లో ఉద్వాసనలు ఉన్నట్లు తెలుస్తోంది. గతేడాది నవంబర్‌లోనూ 500 మందిని రోడ్డున పడేసింది. కాగా.. ఇటీవల కంపెనీకి నష్టాలు పెరగడంతో పొదుపు చర్యలకు దిగుతోంది. ఉద్వాసనలపై మళ్లీ వార్తలు రావడంతో ఆ కంపెనీ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో ఓలా ఎలక్ట్రిక్ రూ.564 కోట్ల నికర నష్టాలను చవిచూసింది. గతేడాది ఇదే త్రైమాసికంలోని రూ.376 కోట్ల నష్టాలతో పోల్చితే మరింత పెరిగాయి. విద్యుత్ వాహన రంగంలో పెరుగు తున్న పోటీ.. మరోవైపు ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, సర్వీసు లోపాలను సరిదిద్దుకునేందుకు ఇటీవల భారీ మొత్తంలో వ్యయాలు చేయడం ఆ కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌పై మరింత ఒత్తిడిని పెంచాయి. విస్తరణలో భాగంగా తన స్టోర్లను 800 నుంచి ఏకంగా 4,000కు పెంచేసింది. కొన్ని నెలలుగా ఓలా ఎలక్ట్రిక్ పలు వివాదాలతో తన బ్రాండ్ గుర్తింపును కోల్పోయే పరిస్థితి చోటు చేసుకుంది. ముఖ్యంగా అమ్మకాల తర్వాత సర్వీసింగ్‌కు సంబంధించిన కార్యకలాపాలు, సేవలపై వాహనదారుల నుంచి భారీగా ఫిర్యాదులు చేస్తున్నారు. వినియోగదారుల హక్కుల ఉల్లంఘన, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, అన్యాయమైన వాణిజ్య పద్ధతులు అనుసరిస్తున్నారన్న ఆరోపణలూ వచ్చాయి. వీటిపై జాతీ య వినియోగదారుల హెల్ప్‌లైన్‌కు 10వేలకు పైనే ఫిర్యాదులు రావడంతో సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఏ) విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో విస్తరణ, కొత్త సర్వీసు సెంటర్లపై దృష్టి పెట్టింది.

# విలక్షణ నటుడు కొంగర జగ్గయ్య

**తొలిఅడుగు డెస్క్ :** కొంగర జగ్గయ్య విలక్షణ నటుడు. ఎన్టీఆర్ ఏఎన్నార్ లతో పాటు, విశే ష ప్రేక్షకాదరణ, అశేష అభిమాను లను పొందిన నటుడు. ధరించిన పాత్ర ఏదైనా తన విలక్షణమైన నటనతో ఆ పాత్రకు ప్రాణప్రతిష్ట చేసి ఒక ప్రత్యేకతను, నిండు తనాన్ని, హుందా తనాన్ని సంతరింప జేసిన విశిష్ట వ్యక్తి జగ్గయ్య. జగ్గయ్య సినీ నటుడే కాదు ఒక రచయిత, సాహిత్యకారుడు, కళా వాచస్పతి, చిత్రకారుడు, పాత్రికే యుడు, సంపాదకుడు, రాజకీయ వేత్త. ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంలో అనౌన్సర్. "ఆకాశవాణి... వార్తలు చదువుతుంది కొంగర జగ్గయ్య" అంటూ కంచు కంఠంతో ఆయన వార్తలు చదివిన సంగతి ఆనాటి శ్రోతలకు విదితమే. కొంగర జగ్గయ్య (డిసెంబర్ 31, 1928 – మార్చి 5, 2004) మాజీ పార్లమెంటు సభ్యుడు, ఆకాశ వాణిలో తొలితరం తెలుగు వార్తల చదువరి. సినిమాలలోను, అనేక నాటకాలలోను వేసిన పాత్రల ద్వారా ఆంధ్రులకు జగ్గయ్య సుపరిచితుడు. మేఘ గంభీరమైన ఆయన కంఠం కారణంగా "కంచు కంఠం" జగ్గయ్యగా, "కళా వాచస్పతి"గా పేరు గాంచాడు. శివాజీ గణే శన్ నటించిన చిత్రాలు తెలుగులోకి అనువదించిన అన్ని సందర్భాల్లో జగ్గయ్యే కంఠం వినిపించేది. 'కళా వాచస్పతి' అనేది జగ్గయ్యకు ప్రదానం చేసిన బిరుదు కాదు. అది ఢిల్లీ లోని అంతర్జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఇచ్చిన గౌరవ డాక్టరేటు. స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. ఉద్యమ పోరాటంలో పాల్గొంటూ అజ్ఞాత వాసంలో తలదాల్చు కునేందుకు వచ్చిన అంతర్రాష్ట్ర సమర యోధు లకు తన ఇంటిలో ఆవాసం కల్పిం చిన దేశ భక్తుడు జగ్గయ్య. జగ్గయ్య గుంటూరు జిల్లాలోని తెనాలికి సమీపంలో దుగ్గిరాల దగ్గర మోరంపూడి అనే గ్రామంలో, 1928, డిసెంబర్ 31 న ధనవం తుల కుటుంబంలో జన్మించాడు. 11 సంవత్సరాల పిన్న వయసులో రామాయణంలోని లవుడి పాత్రను బెంగాలీ రచయిత ద్విజేంద్రలాల్ రాయ్ వ్రాసిన సీత అనే ఒక హిందీ నాటకంలో పోషించాడు. గుంటూరు లోని ఆంధ్రా క్రిస్టియను కాలేజీలో ఎన్.టి.రామారావు, కొంగర జగ్గయ్య ఇద్దరు సహ విద్యార్థులు. వీళ్ళిద్దరూ కలిసి ఎన్నో నాటకాలు ప్రదర్శించారు. జగ్గయ్య మూడు సంవత్సరాల పాటు వరుసగా ఉత్తమ నటుడు పురస్కారం పొందాడు. ఇంటర్మీడియట్ తరువాత కొంత కాలం "దేశాభిమాని" అనే పత్రికలో ఉప సంపాదకుడిగానూ, ఆ తర్వాత "ఆంధ్రా రిపబ్లిక్" అనే ఆంగ్ల వారపత్రికకు సంపాదకుడి గానూ పనిచేశాడు. ఢిల్లీలో "ఆల్ ఇండియా రేడియో"లో మూడు సంవత్సరాల పాటు వార్తలు చదివే ఉద్యోగం చేసాడు. చిత్రకారుడు అడవి బాపిరాజు వద్ద చిత్రలేఖనం లో శిక్షణ పొందాడు. 1950ల నుండి 1970ల వరకు తెలుగు చిత్ర పరిశ్రమకు ఎనలేని సేవ చేసాడు. జగ్గయ్య దాదాపు 500కు పైగా చిత్రాలలో, వంద సినిమాల్లో హీరోగా, మరో వంద సినిమాల్లో సహ కథానాయకుడిగా నటించాడు. రెండువందల చిత్రాల్లో క్యారక్టర్ నటుడుగా రాణించాడు. ఎన్.టి.రామారావుతో కలిసి విజయవాడలో రవి ఆర్ట్ థియేటర్ స్థాపించి ఎన్నో నాటకాలు వేసి పరిషత్తు పోటీలలో బహుమతులు గెలుచుకున్నాడు. బుచ్చిబాబు రాసిన దారిన పోయే దానయ్య నాటిక జగ్గయ్యకు పేరు తెచ్చి పెట్టింది. ఎన్.టి. రామారావు, జమున, సావిత్రి, గుమ్మడి, ముక్కామల వంటి నటీనటులతో రంగస్థలం మీద నటించిన జగ్గయ్య ఎందరు నటులకో మార్గదర్శకుడు. నటి సావిత్రి నాట్యానికే పరిమితమైన ఆరోజుల్లో తను రచించిన 'బలిదానం' అనే నాటకం ద్వారా రంగస్థల నటిగా మార్చిన ఘనత జగ్గయ్యకు దక్కుతుంది. 100కు పైగా సినిమాలలో డబ్బింగు చేసాడు. తమిళ చిత్రరంగ నటుడు శివాజీ గణేశన్ నటించిన తెలుగు సినిమాలలో జగ్గయ్యే గాత్రధారణ చేసేవాడు. అంతేకాదు తెలుగులోకి డబ్బింగు చేసిన జురాసిక్ పార్క్ అనే ఆంగ్ల చిత్రంలో రిచర్డ్ అటెంబరో పాత్రకు తన గాత్రాన్ని అరువు ఇచ్చాడు. అల్లూరి సీతారామరాజులో పోషించిన రూథర్ ఫర్డ్ పాత్ర ఆయన జీవితంలో మరపురానిది. ఆ సినిమా తీసే నాటికి రూథర్ ఫర్డ్ చరిత్ర మరచి పోయిన వ్యక్తి కాదు. రూథర్ ఫర్డ్ ఎలా ఉంటాడో, ఎలా ప్రవర్తించేవాడో తెలిసిన వాళ్ళు అప్పటికి చాలా ఉన్నారు. 1940 వరకు ప్రభుత్వ సర్వీసులో ఉన్నాడు. కృష్ణా జిల్లా, గుంటూరు, కడప తదితర ప్రాంతాల్లో పనిచేశాడు. వారిని కలిసి, జగ్గయ్య రూథర్ ఫర్డ్ ప్రవర్తన గురించి, మనస్తత్వం గురించి తెలుసు కున్నాడు. రూథర్ ఫర్డ్ చాలా మంచి వ్యక్తి అని, సీతా రామరాజు అంటే ఆయనకు గౌరవం ఉండేదని తెలుసు కున్నాడు. అయితే రూథర్ ఫర్డ్ బ్రిటిష్ ప్రభుత్వానికి విధేయుడుగా, సేవకుడిగా అతను సీతారామ రాజును పట్టుకోక తప్పని స్థితి గురించి అవగాహన కలిగాక, జగ్గయ్య చిత్ర రచయిత మహారథిని కలిసి ఆ పాత్రను రొటీన్ విలన్ లా కాకుండా విధి నిర్వహణకు బద్ధుడై ఉండే హుందా అయిన వ్యక్తిలా మార్చి వ్రాయాలని కోరాడు. అలా ఆ పాత్ర చిత్రణ మార్చడంతో ఆ పాత్ర నిలబడడంతో బాటు సీతా రామరాజు పాత్ర మరింతగా హిట్ అయింది. ఆ సినిమా చూశాక పి.వి.నరసింహారావు జగ్గయ్యకు ఫోన్ చేసి "మీ పాత్ర పోషణ అద్భుతం." అని ప్రశంసించారట. 1967లో నాలుగవ లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో ఒంగోలు నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి, 80 వేల ఓట్ల మెజారిటీతో గెలిచాడు. లోక్ సభకు ఎన్నికైన తొలి దక్షినాది, తొలి భారతీయ నటుడు జగ్గయ్య కావడం విశేషం. 1930లో గాంధీజీ నాయకత్వంలో జరిగిన సహాయ నిరాకరణోద్యమం నేపథ్యంలో డాన్సులు, ద్యుయెట్ల వంటి ఆకర్షణలు లేకుండా "పదండి ముందుకు" తీశారు. ఈ తొలి రాజకీయ చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వం 50,000 రూపాయల పురస్కారాన్ని ఇచ్చింది. ఈ సినిమా రష్యాలో తాష్కెంట్ ఫిల్మ్ ఫెస్టివల్ తో బాటు మరికొన్ని నగరాల్లో ప్రదర్శితమైంది. సంభాషణలతో బాటు చిత్రం చివర్లో వచ్చే 'మంచికి కాలం తీరిందా' అనే పాటను కూడా జగ్గయ్యే వ్రాశాడు. ఇది మహమ్మద్ రఫీ పాడిన తొలి తెలుగు పాట. కృష్ణ ఒక చిన్న పాత్ర చేశాడు. మోహన్ బాబు నిర్మించిన 'కుంతీ పుత్రుడు' లో జగ్గయ్య చివరిసారిగా నటించారు. నోబెల్ పురస్కారము అందుకున్న రవీంద్రుని గీతాంజలిని "రవీంద్ర గీతా" అనే పేరుతో తెలుగులోకి అనువదించాడు. గీతాంజలికి ఇది తొలి తెలుగు అనువాదం. రవీంద్ర నాథ ఠాగూరు రాసిన నాటకం "సాక్రిఫైస్" (%ఖుఎతీఱటఱఛవ%) ను తెలుగులోకి "బలిదానం" అనే పేరుతో అనువదించాడు. భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన "పద్మభూషణ్" తో సత్కరించింది. ఢిల్లీ లోని సంస్కృత విశ్వ విద్యా లయం "కళా వాచస్పతి"అనే బిరు దుతో జగ్గయ్యను సత్కరించింది. తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ "డాక్టరేటు"తో సత్కరించింది. తమిళనాడు ప్రభుత్వం "కలైమా మణి" బిరుదు నిచ్చింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం "కళాప్రపూర్ణ" బిరుదుతో సత్కరించింది. 2004, మార్చి 5 న 76 సంవత్సరాల వయసులో చెన్నైలో గుండెపోటుతో జగ్గయ్య మరణించాడు.

# సంపాదకీయం

బట్టబయలవుతున్న యుఎస్ తీరు!

రష్యా భూతాన్ని చూపించి భయపెట్టి ఉక్రెయిన్ మెడలు వంచి అక్కడి ఖనిజసంపదను కొల్లగొట్టడానికి శాంతి చర్చల ముసుగులో అమెరికా చేసిన తొలి విడత భేటీ చివరకు బెడిసికొట్టింది. శాంతియుత దౌత్య చర్చలకు వేదికగా నిలిచే ఓవల్ కార్యాలయంలో శుక్రవారం చోటుచేసుకున్న అనూహ్య పరిణామాలు ఒక్కసారి ఉలికిపాటు కలిగించాయి. భేటీలో మొదట కొంతసేపు సామరస్యంగా సాగినా, భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని జెలెన్ స్కీ ఒత్తిడి చేయడం అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షులకు నచ్చలేదు. వారి దృష్టిలో పుతిన్ నియంతకాదని, జెలెన్‌స్కీయే నియంత అన్న అభిప్రాయం నాటుకుంది. తరువాత శాంతి చర్చలకు సంబంధించి తాము చేసిన ప్రతిపాదనలను అంగీకరించాలని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ డిమాండ్ చేసిన తరువాతనే చర్చలు వేడెక్కడం ప్రారంభించాయి. భేటీ మొదట్లో ఉక్రెయిన్‌కు ఆయుధాల సరఫరా కొనసాగిస్తామని, అయితే ఆయుధాల సరఫరా కన్నా యుద్ధాన్ని ముగింప చేయడానికి, ఇతర అంశాలపై దృష్టి కేంద్రీకరించడానికే ప్రయత్నిస్తున్నామని ట్రంప్ వెల్లడించినా భేటీ బెడిసికొట్టిన తరువాత ఆ ఆలోచనలు మారుతున్నట్టు కనిపిస్తోంది. ఉక్రెయిన్ అస్తిత్వానికి భంగం కలిగించే అమెరికా ఆంక్షలకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఎక్కడా రాజీపడలేదు. ఓవెల్ ఆఫీసులో అమెరికా అధ్యక్షుడు, మరో దేశాధ్యక్షుడి మధ్య జరిగిన అతిపెద్ద వాగ్వాదం ఇదే కావడం విశేషం. ఈ చర్చల తీరు పరిశీలిస్తే ఉక్రెయిన్, రష్యాల మధ్య వైరాన్ని మాపడానికి మధ్యవర్తిత్వం వహించే అగ్రరాజ్యం ఏకపక్షంగా రష్యాకే వత్తాసు పలుకుతూ ఉక్రెయిన్‌ను బెదిరించడం, హెచ్చరించడం కనిపించింది. అయితే ట్రంప్ హెచ్చరికలకు ఏమాత్రం బెదరకుండా జెలెన్ స్కీ గట్టిగానే సమాధానం ఇచ్చారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఓ హంతకుడని, ఆయనతో రాజీపడే ప్రసక్తే లేదని జెలెన్ స్కీ నిర్భయంగా చెప్పారు.

అయితే జెలెన్ స్కీ వాదనకు అవకాశం సరిగ్గా ఇవ్వలేదు. ఆయనపై ఎదురు దాడి కనిపించింది. ఉక్రెయిన్‌కు అమెరికా చేసిన సాయానికి కూడా కృతజ్ఞతలు చెప్పడం లేదని జెలెన్ స్కీపై అమెరికా నేతలు ఆక్షేపించారు. వాస్తవాలను పరిశీలిస్తే 2022 నుంచి రష్యాతో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ అమెరికా తమకు సాయం చేస్తున్నందుకు కనీసం 33 సార్లయినా అమెరికాకు, ఇదివరకటి అధ్యక్షుడు జో బైడెన్‌కు కృతజ్ఞతలు తెలిపిన సంఘటనలు ఉన్నాయి. అవన్నీ పరిగణనలోకి తీసుకోకుండా ట్రంప్ ప్రభుత్వం ఏదో ఒకసాకు చూపించి జెలెన్ స్కీని అవమానించడమే అన్నట్టు ఈ భేటీ సాగింది. భేటీ నుంచి మధ్యలోనే జెలెన్ స్కీ బయటకు వెళ్లిపోయారు. అర్థాంతరంగా భేటీ ముగిసాక జెలెన్ స్కీ ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్‌నకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. ట్రంప్, పుతిన్ మధ్య సంబంధం పైనా జెలెన్ స్కీ స్పందిస్తూ ట్రంప్ తటస్థంగా ఉండాలని, తమ వైపే ఉండాలని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు. అమెరికా సాయం లేనిదే రష్యా సైన్యాలను ఢీకొనడం సాధ్యం కాదన్న అభిప్రాయంతో ఉన్నారు. కానీ ట్రంప్ మాత్రం జెలెన్ స్కీపై వ్యతిరేక భావంతోనే ఉన్నారు. శాంతి చర్చలకు జెలెన్ స్కీ తిరిగి వచ్చినప్పటికీ అందుకు తాను సిద్ధంగా లేనని, పైగా జెలెన్ స్కీ శాంతిని కోరుకోకుండా మరేదో ఆశిస్తున్నారని ట్రంప్ తెలిపారు. ఈ భేటీ అర్థాంతరంగా ముగిసిపోవడాన్ని రష్యా ఎద్దేవా చేసింది. అమెరికా పట్ల అమర్యాదగా ఉన్న ఉక్రెయిన్‌కు ఈ పరిణామం గట్టిదెబ్బ అని, జెలెన్ స్కీకి ఇలా జరగాల్సిందే అని దుయ్యబట్టింది. శుక్రవారం నాటి భేటీ తరువాత ఐరోపా దేశాల్లో ప్రకంపనలు కనిపించాయి. ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ తదితర ఐరోపా దేశాలు ఉక్రెయిన్‌కు తమ అండదండలను పునరుద్ఘాటించాయి.

ఐరోపా దేశాలకు, అమెరికాకు మధ్య కొనసాగుతున్న అట్లాంటిక్ కూటమి విషయంలో అమెరికా రష్యా మైత్రి వల్ల వివాదాస్పద పరిస్థితి ఏర్పడవచ్చని, అందుకనే ఐరోపా దేశాలన్నీ ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే విషయంలో సమైక్యంగా, పటిష్టంగా ఉండాలని ఐరోపా యూనియన్ విదేశాంగ విధానం చీఫ్ కజా కల్లాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పుడు స్వేచ్ఛా ప్రపంచానికి కొత్త నాయకత్వం అవసరమని ఆమె పిలుపునిచ్చారు. ఐరోపా యూనియన్ దీన్ని ఒక సవాలుగా తీసుకోవాలని హెచ్చరించారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో భవితవ్యంపై చర్చించడానికి లండన్‌లో ఐరోపా దేశాల నాయకులు సమావేశం అవుతున్నారు. ఇదే విధంగా ప్రత్యేక ఐరోపా సదస్సు కూడా మార్చి 6న యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా నేతృత్వంలో ఏర్పాటవుతోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీకి భరోసా ఇస్తూ యూరోపియన్ నేతలు సందేశాలు పంపిస్తున్నారు. 'మీరు ఒంటరివారు కాదు, మీ వెంట మేం ఉన్నాం' అని పోలేండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ వెల్లడించారు. జర్మనీ, ఇటలీ, స్వీడన్, న్యూజిల్యాండ్ ఈ విధంగా ఐరోపా దేశాలన్నీ తమ ఎక్స్ ద్వారా సందేశాలు పంపించడం విశేషం. దీనికి జెలెన్ స్కీ స్పందిస్తూ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలా ఉండగా బైడెన్ ప్రభుత్వ కాలంలో ఉక్రెయిన్‌కు బిలియన్ల డాలర్ల కొద్దీ ఆర్థికసాయం అందించడానికి, అలాగే నౌకల ద్వారా ఆయుధాలను సరఫరా చేయడానికి తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు రద్దయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఉక్రెయిన్ రాజకీయ విశ్లేషకులు వొలొడిమీర్ ఫెసెంకో తన అభిప్రాయం వెల్లడించడం గమనార్హం.

# తులం బంగారం ధర లక్ష దాటుతుందా..?



**తొలిఅడుగు డెస్క్ ా:** ంగారం, వెండి ధరలను మీరు మీ ఇంటి నుంచే తెలుసుకోవచ్చు. స్థానిక పన్నులు, ఇతర పన్నులు దీనికి జోడిస్తారు. అందువల్ల, ధర నగరం నుండి నగరానికి మారుతూ ఉంటుంది. ధరలను ఇండియన్ బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ ప్రకటిస్తుంది. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. గత పదేళ్లుగా చూసుకుంటే ధరలు గణనీయంగా పెరిగాయి. ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, కేంద్ర బ్యాంకు విధానాలు, పెట్టుబడిదారుల మనోభావాలలో మార్పులు వంటి అంశాలు ఈ పెరుగుదలకు దోహదపడ్డాయి. 2011లో దాదాపు రూ. 25,000 ఉన్న బంగారం ధర.. ఇప్పుడు దాదాపు రూ. 86,000పైగా చేరుకుంది. ఆర్థిక సంక్షోభం నుండి బయటపడటానికి బంగారం సహాయపడుతుందని ఇన్వెస్టర్లు విశ్వసిస్తున్నారు. 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 25,000 నుండి రూ. 50,000కి చేరుకోవడానికి 9 సంవత్సరాలు పట్టింది. ఇలాగే రూ. 50,000 నుండి రూ. 75,000కి చేరుకోవడానికి కేవలం రెండు సంవత్సరాలు పట్టింది. ఇప్పుడు, బంగారం వేగంగా రూ. 86,000 (10 గ్రాములకు) మించి పెరుగుతోంది. ద్రవ్యోల్బణం, కరెన్సీ విలువ తగ్గడం %-% ద్రవ్యోల్బణం పెరిగితే, రూపాయి బలహీనపడినప్పుడు, బంగారం ధర పెరుగుతుంది. బడ్జెట్‌కు ముందు బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత, అమెరికన్ విధానాల కారణంగా ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును పెంచుతున్నారు. దీని కారణంగా దాని ధర నిరంతరం పెరుగుతోంది. వడ్డీరేట్లను తగ్గించడంతోపాటు ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు, పండుగ సీజన్లలో వారి డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చు దీని కారణంగా ధరలు అధిక స్థాయిలో ఉండవచ్చు. కేంద్ర బ్యాంకులలో పెరుగుతున్న బంగారు నిల్వలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహా అనేక దేశాల కేంద్ర బ్యాంకులు తమ బంగారు నిల్వలను పెంచుతున్నాయి. స్టాక్ మార్కెట్ అస్థిరత.. ఈక్విటీ మార్కెట్‌లో అధిక అనిశ్చితి ఉంటే, పెట్టుబడిదారులు బంగారంపై ఎక్కువ దృష్టి పెడతారు. అయితే ఈ ఏడాదిలో తులం బంగారం ధర రూ.1 లక్షల వరకు పెరిగే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రస్తుత బంగారం ధర రూ. 84,300. రూ. 1,00,000 చేరుకోవడానికి, 13.5% పెరుగుదల అవసరం. ప్రస్తుత ప్రపంచ ట్రెండ్‌ను బట్టి ఇది సాధ్యమే.

# భారత్‌లో టెస్లా మొదటి షోరూమ్ ఇక్కడే..




**తొలిఅడుగు డెస్క్ :** ఎలోన్ మస్క్ నేతృత్వంలోని ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా ఇండియాలోకి అడుగుపెట్టడానికి చాలా సమయం పట్టింది. భారతదేశంలో కార్యాచరణ ప్రయత్నాలను వేగవంతం చేసిన తర్వాత ఆటోమేకర్ ఇప్పుడు భారతదేశంలో తన మొదటి షోరూమ్‌ను ప్రారంభించడానికి ఒప్పందాన్ని ఖరారు చేసింది. ముంబైలో తన మొదటి షోరూమ్ కోసం ఒప్పందాన్ని ఖరారు చేయడంతో టెస్లా భారతదేశంలో ప్రారంభించటానికి దగ్గరగా ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి సిద్ధమవుతున్న ఈ సమయంలో కంపెనీకి ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఇటీవలి మీడియా నివేదికల ప్రకారం, టెస్లా ముంబైలోని ప్రధాన బాంద్రా-కుర్లా కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల వాణిజ్య సముదాయాన్ని బుక్ చేసుకుంది. ఈ ఫ్లాగ్‌షిప్ షోరూమ్ టెస్లా తాజా ఎలక్ట్రిక్ మోడళ్లను ప్రదర్శిస్తుంది. టెస్లా నెలవారీ అద్దెను దాదాపు రూ.35 లక్షలు (చదరపు అడుగుకు రూ.900)గా నిర్ణయించింది. లీజు ఒప్పందం ఐదు సంవత్సరాలు. టెస్లా ఇప్పటికే ఢిల్లీలోని ఏరోసిటీ కాంప్లెక్స్‌లో రెండవ షోరూమ్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. టెస్లా భారతదేశంలో తన ఉనికిని విస్తరించాలని యోచిస్తోంది. అలాగే దీని కోసం కంపెనీ ఢిల్లీ, ముంబై, పూణే వంటి నగరాల్లో అనేక ప్రాంతాలను ఎంచుకోగా, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ కంపెనీ తన మొదటి షోరూమ్‌ను ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ప్రారంభించాలని యోచిస్తోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాంతాలలో ఒకటి. దీనితో పాటు టెస్లా ఢిల్లీలోని ఏరోసిటీలో తన షోరూమ్‌ను కూడా ప్రారంభించాలని యోచిస్తోంది. భారతదేశంలోకి టెస్లా ప్రవేశం ఎలక్ట్రిక్ వాహన మార్కెట్‌లో పోటీని పెంచడమే కాకుండా భారతదేశ ఆటోమొబైల్ రంగానికి ఒక కొత్త విప్లవంగా కూడా నిరూపించుకోనుంది.

# ప్రపంచంలోనే అత్యంత ధనిక నగరం

**తొలిఅడుగు డెస్క్ :** ఈ నగరం మీడియా, టెక్నాలజీ, ఫ్యాషన్, హెల్త్‌కేర్, రియల్ ఎస్టేట్‌లలో కూడా ప్రపంచ అగ్రగామిగా ఉంది. ఇక్కడ సాంకేతిక పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి పెద్ద టెక్ కంపెనీలు ఈ నగరంలో తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నాయి. ఫ్యాషన్ పరిశ్రమలో దాదాపు 180,000 మంది పనిచేస్తున్నారు. ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో అమెరికా ఆధిపత్యం చెలాయించింది. మనం టాప్ 10 జాబితాను పరిశీలిస్తే, వారిలో తొమ్మిది మంది అమెరికాకు చెందినవారు. కానీ ప్రపంచంలోని అత్యంత ధనవంతులు ఏ నగరంలో నివసిస్తున్నారో మీకు తెలుసా? ఆ నగరమే న్యూయార్క్. ఈ అమెరికన్ నగరం 2024 హెన్లీ అండ్ పార్టనర్స్ జాబితాలో ప్రపంచంలోనే అత్యంత ధనిక నగరం అనే బిరుదును మరోసారి పొందింది. ఈ నగరంలో 349,500 మంది మిలియనీర్లు, 675 మంది సెంట్-మిలియనీర్లు (కనీసం %వి%100 మిలియన్ల సంపద ఉన్న వ్యక్తులు), 60 మంది బిలియనీర్లు ఉన్నారు. అందుకే దీనిని ప్రపంచంలోనే అత్యంత ధనిక నగరం అని పిలుస్తారు. ప్రపంచంలోని 50 ధనిక నగరాల జాబితాలో 11 నగరాలు అమెరికా నుండి ఉన్నాయి. 2023 సంవత్సరంలో, న్యూయార్క్ ఆర్థిక వ్యవస్థ దాదాపు %వి%1 ట్రిలియన్లు. అమెరికన్ స్టాక్ మార్కెట్ వాల్ స్ట్రీట్ ఈ నగరంలో ఉండటం వల్ల దీనిని అమెరికా ఆర్థిక రాజధాని అని కూడా పిలుస్తారు. న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు చీూూాణాూాు ప్రపంచంలోనే అతిపెద్ద స్టాక్ మార్కెట్లు. సెక్యూరిటీల పరిశ్రమ ఒక్కటే 181,000 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది మరియు బిలియన్ల డాలర్ల పన్నులను చెల్లిస్తుంది. ప్రపంచంలోని అనేక ప్రముఖ ఆర్థిక సంస్థల ప్రధాన కార్యాలయాలు కూడా ఇక్కడే ఉన్నాయి. వీటిలో జేపీ మోర్గాన్ చేజ్, సిటీ గ్రూప్, మోర్గాన్ స్టాన్లీ, గోల్డ్‌మన్ సాచ్స్ ఉన్నాయి. ఈ నగరం మీడియా, టెక్నాలజీ, ఫ్యాషన్, హెల్త్‌కేర్, రియల్ ఎస్టేట్‌లలో కూడా ప్రపంచ అగ్రగామిగా ఉంది. ఇక్కడ సాంకేతిక పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి పెద్ద టెక్ కంపెనీలు ఈ నగరంలో తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నాయి. ఫ్యాషన్ పరిశ్రమలో దాదాపు 180,000 మంది పనిచేస్తున్నారు. ది న్యూయార్క్ టైమ్స్, చీదీజ, కొండే నాస్ట్ వంటి ప్రధాన మీడియా సంస్థలు కూడా ఇక్కడి నుండి పనిచేస్తాయి. న్యూయార్క్‌లో ఇల్లు కొనడం అంత సులభం కాదు. ఇక్కడి స్థిరాస్తి ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనది. నగరంలోని ఫిఫ్త్ అవెన్యూ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన షాపింగ్ వీధిగా పరిగణిస్తారు. ఇక్కడ ఇంటి అద్దె కూడా అమెరికాలోనే అత్యధికం.

## రోజూ పెరుగు తింటున్నారా..!



**తొలిఅడుగు, ఆరోగ్యం :** పెరుగు...దాదాపు అందరూ ఇష్టంగా తింటూ ఉంటారు. ఇక వేసవిలో అయితే, పెరుగు డిమాండ్ ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. వేసవి తాపం నుంచి ఉపశమనం కోసం చాలా మంది పెరుగు, మజ్జిగను తీసుకుంటారు. అయితే, ఇలా ఏదో ఒక రూపంలో రోజూ పెరుగు తీసుకుంటే శరీరంలో ఎలాంటి మార్పులు కలుగుతాయో పోషకాహార నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం. పెరుగు తినడం వల్ల పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పెరుగులో ప్రోటీన్స్, కాల్షియం, విటమిన్లు, మినరల్స్ ఇలా శరీరానికి అవసరమైన పోషకాలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ కూడా ఎముకలకి చాలా మంచిది. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. ఇది అసిడిటీ, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు దూరమవుతాయి. రోజూ పెరుగు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పెరుగులోని కాల్షియం, విటమిన్లు, కేలరీలు, ప్రోటీన్ శరీరానికి సరైన పోషణను అందిస్తాయి. పెరుగు కాల్షియం, విటమిన్లు దీ2, దీ12, పొటాషియం, మెగ్నీషియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటుంది. పెరుగును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. పెరుగులో కొవ్వు తక్కువగా ఉంటుంది. గుడ్ కొలెస్ట్రాల్ ఉంటుంది. ఇందులోని కొవ్వు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. రోజూ పెరుగు తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు తగ్గుతుంది. పెరుగులోని ప్రోటీన్స్ అతిగా తినడాన్ని తగ్గిస్తుంది. కాబట్టి బరువు కూడా తగ్గుతారు. ఇక ఇందులోని కాల్షియం తలనొప్పి తగ్గిస్తాయి. అంతేకాదు..పెరుగు తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పెరుగు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పెరుగు చుండ్రుతో సహా అనేక జుట్టు సమస్యలను తగ్గిస్తుంది.

## ఎండల్లో చల్లగా చెరకు రసం తాగుతున్నారా?



**తొలిఅడుగు, ఆరోగ్యం :** సాధారణంగా మండే ఎండల్లో చల్లని పానీయాలు తాగాలని అనిపిస్తుంది. చాలా మంది చెరకు రసం తాగేందుకు ఇష్టపడతారు. చెరకు రసం తాగిన తర్వాత మజాగా అనిపిస్తుంది. కానీ ఇలా తరచూ చెరకు రసం తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. చెరకు రసం శరీరానికి అంత ఆరోగ్యకరమైనది కాదని ×జవీ= కూడా చెబుతోంది. శీతాకాలం ముగిసిపోయింది. ప్రకృతిలో వేసవి వేడి క్రమంగా పెరుగుతుంది. ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ దాహం పెరుగుతుంది. ఇలాంటి సమయంలో చల్లని పానీయం తాగాలని అనిపిస్తుంది. చాలా మంది చెరకు రసం తాగేందుకు ఇష్టపడతారు. చెరకు రసం తాగిన తర్వాత మజాగా అనిపిస్తుంది. కానీ ఇలా తరచూ చెరకు రసం తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. చెరకు రసం శరీరానికి అంత ఆరోగ్యకరమైనది కాదని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ కూడా చెబుతోంది.100 మి.లీ చెరకు రసంలో దాదాపు 13-15 గ్రాముల చక్కెర ఉంటుందని పరిశోధనలో తేలింది. పెద్దలు రోజుకు 30 గ్రాముల కంటే ఎక్కువ చక్కెరను, 7-10 సంవత్సరాల వయస్సు గల టీనేజర్లు 24 గ్రాముల కంటే ఎక్కువ చక్కెరను తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. అయితే, మండే ఎండల్లో చెరకు రసం తాగకూడదని మాత్రం ×వీజ= చెప్పడం లేదు. ఏదీ అతిగా తీసుకోవడం మంచిది కాదు. చెరకు రసం తాగడం వల్ల కొంత నష్టం ఉన్నప్పటికీ, దానిని తాగడం వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. చెరకు రసంలో పోషక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, ఐరన్, పొటాషియం, భాస్వరం, కాల్షియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వేసవిలో చెరకు రసం తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అదనంగా, చెరకు రసంలోని ఖనిజాలు దంతాలు, ఎముకలను బలపరుస్తాయి.

## భోజనం తర్వాత బెల్లం, నెయ్యి తిని చూడండి..!



**తొలిఅడుగు, ఆరోగ్యం :** ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తుంది. ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. సాధారణంగా జీర్ణం కావడానికి భోజనం తర్వాత చాలా మంది సోంపు తింటారు. కానీ భోజనం తర్వాత నెయ్యి, బెల్లం తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీని గురించి చాలా తక్కువ మందికి తెలుసు. మన ఆహారం ఆరోగ్యంపై గొప్ప ప్రభావాన్ని చూపుతుంది. ఆహారం మాత్రమే కాదు, తిన్న తర్వాత మనం తీసుకునే ఆహారం కూడా మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. అందుకే భోజనం తర్వాత కూడా కొందరు కొన్ని ప్రత్యేక పదార్థాలను తింటుంటారు. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తుంది. ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. సాధారణంగా జీర్ణం కావడానికి భోజనం తర్వాత చాలా మంది సోంపు తింటారు. కానీ భోజనం తర్వాత నెయ్యి, బెల్లం తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీని గురించి చాలా తక్కువ మందికి తెలుసు. ప్రతిరోజూ భోజనం తర్వాత నెయ్యి, బెల్లం తినడం మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది తిన్న తర్వాత ఉబ్బరం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. తిన్న ఆహారం తేలికగా, సౌకర్యవంతంగా అనిపిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మీకు తక్షణ శక్తి లభిస్తుంది. నెయ్యి ఒక ఆరోగ్యకరమైన కొవ్వు, ఇది భోజనం తర్వాత బద్ధకాన్ని నివారిస్తుంది. నెయ్యి, బెల్లం శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడతాయి. భోజనం తర్వాత క్రమం తప్పకుండా నెయ్యి, బెల్లం తీసుకోవడం వల్ల శరీరం లోపలి నుండి శుభ్రపడుతుంది. శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి ఇది మంచి ఎంపిక. నెయ్యి, బెల్లం రెండూ వాటి యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. భోజనం తర్వాత నెయ్యి, బెల్లం తినడం వల్ల కీళ్ల నొప్పులు, కండరాల దృఢత్వం తగ్గుతుంది.

# కీరదోస వేళాపాళా లేకుండా తినేస్తున్నారా?

**తొలిఅడుగు, ఆరోగ్యం :** వేసవి తాపం నుంచి బయటపడటానికి చాలా మంది చల్లని పానియాలు, కీరదోస వంటి చల్లని ఆహారాలు తీసుకుంటూ ఉంటారు. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా, వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగిస్తాయి. బరువు తగ్గడం నుంచి జీర్ణక్రియను మెరుగుపరచడం, చర్మ ఆరోగ్యాన్ని కాపాడటం వరకు ప్రయోజనకరంగా ఉంటాయి. వేసవిలో కీరదోస ఆహారంలో భాగంగా చాలా మంది తీసుకుంటూ ఉంటారు. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా, పోషకాలతో నిండి ఉంటుంది. బరువు తగ్గడం నుంచి జీర్ణక్రియను మెరుగుపరచడం, మంచి చర్మాన్ని నిర్వహించడం వరకు దేనికైనా కీరదోస ప్రయోజనకరంగా ఉంటాయి. కీరదోస తినడం వల్ల తాజాగా అనిపిస్తుంది. అయితే చాలా మంది రోజులో ఏ సమయంలోనైనా కీరదోస తినొచ్చని అనుకుంటారు. అయితే, చాలా మందికి కీరదోస తినడానికి కూడా ఖచ్చితమైన సమయం ఉంటుందనే విషయం తెలియదు. కీరదోస ఎప్పుడు తినడం చాలా ప్రయోజనకరమో ఇక్కడ తెలుసుకుందాం..

కీరదోస డీటాక్స్ గా ఉపయోగించాలనుకుంటే, మీరు ఉదయం ఖాళీ కడుపుతో తినవచ్చు. ఇది కడుపును శుభ్రపరచడంలో సహాయపడుతుంది. శరీరం నుంచి విషాన్ని తొలగించడానికి సహాయపడుతుంది. అలాగే, ఇందులో ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటుంది. నీటి పరిమాణం కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇది జీర్ణక్రియను పెంచడానికి సహాయపడుతుంది. కానీ ఖాళీ కడుపుతో ఎక్కువగా కీరదోస తినడం వల్ల కొంతమందిలో గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి. మీకు అసిడిటీ సమస్యలు ఉంటే ఉదయం ఖాళీ కడుపుతో దోసకాయ తినకపోవడమే మంచిది. మధ్యాహ్న భోజనంలో సలాడ్ రూపంలో కీరదోస తినడం మంచిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఆహారం త్వరగా జీర్ణం కావడానికి కూడా సహాయపడుతుంది. వేసవిలో కీరదోస శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. మధ్యాహ్నం కీరదోస తినడం వల్ల బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది. ఎందుకంటే ఇది కడుపును నిండుగా ఉంచుతుంది. అతిగా తినకుండా నిరోధిస్తుంది.




మధ్యాహ్న భోజనంలో దోసకాయ, టమోటా, క్యారెట్ సలాడ్ తయారు చేసి తినవచ్చు. రాత్రిపూట తేలికపాటి భోజనం తినాలనుకుంటే, కీరదోస తినవచ్చు. ఇందులో 90 శాతం కంటే ఎక్కువ నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. అయితే, రాత్రిపూట కీరదోస ఎక్కువగా తినడం వల్ల గ్యాస్ సమస్యలు వస్తాయి. చల్లని ఆహారాలతో సమస్యలు ఉంటే, రాత్రిపూట కీరదోస తక్కువగా తినడం బెటర్. రాత్రి భోజనం చేసిన వెంటనే దోసకాయలు తినకపోవడమే మంచిది. అది అజీర్ణానికి కారణం కావచ్చు. ఇందులో తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. ఇందులో ఉండే ఫైబర్ మలబద్ధకం, గ్యాస్ సమస్యలను తొలగించి జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. దోసకాయలలోని యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతాయి. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తాయి. అదనంగా, కీరదోస రక్తపోటును నియంత్రిస్తుంది. ఎందుకంటే ఇందులో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును సమతుల్యం చేయడంలో సహాయపడతాయి.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# 50 రోజుల సంక్రాంతి



తొలిఅడుగు, సినిమా విక్టరీ వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం అర్ధ శతదినోత్సవం పూర్తి చేసుకుంది. పది ఇరవై కాదు ఏకంగా తొంభై రెండు కేంద్రాల్లో ఫిఫ్టీ డేస్ నమోదు చేయడం ఆషామాషీ విషయం కాదు. స్ట్రెయిట్, షిఫ్టింగ్ కలిపి ఈ నెంబర్ నమోదు కావడం విశేషం. ఈ విజయానికో ప్రత్యేకత ఉంది. నిజానికి సంక్రాంతికి వస్తున్నాంని పండగ బరిలో దింపాలనే ఆలోచన నిర్మాత దిల్ రాజుకి తొలుత లేదు. కానీ దర్శకుడు అనిల్ రావిపూడి ఒత్తిడి మేరకు సరేనన్నారు. పోటీలో రెండు మాస్ సినిమాలు గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్ ఉన్నప్పటికీ వాటిని తోసిరాజి మరీ వెంకీ మామ విజేతగా నిలిచి మూడు వందల కోట్లు కొల్లగొట్టడం మాములు రికార్డు కాదు. నందికొట్కూరు, పాయకరావుపేట, రాపూరు, చీపురుపల్లి లాంటి చిన్న సి సెంటర్లలోనూ సంక్రాంతికి వస్తున్నాం ఏడు వారాలకు పైగా ఆడటం సంచలనమే. ఈ ఫీట్ కొన్ని సెంటర్లలో కల్కి, దేవర, పుష్ప 2 వల్లే కాలేదు. అలాంటిది వెంకటేష్ టీమ్ అందుకోవడం గురించి కొన్ని నెలల తరబడి చెప్పుకోవాల్సి ఉంటుంది. పైగా ప్యాన్ ఇండియా రిలీజ్ లేకుండా కేవలం తెలుగు భాషకే పరిమితం చేసినా ఇన్ని నెంబర్లు నమోదు చేయడం ట్రేడ్ ని షాక్ కి గురి చేసింది. ప్రాక్టికల్ గా ఆలోచించకుండా ఎడాపెడా డబ్బింగులు చేసుకుంటున్న చాలా సినిమాలకు సంక్రాంతికి వస్తున్నాం చదుకోవాల్సిన ఒక పాఠం లాంటిది. ఇక్కడితో కథ అయిపోలేదు. ఓటిటిలోనూ సంక్రాంతికి వస్తున్నాం సత్తా చాటుతోంది. జీ5 గతంలో స్ట్రీమింగ్ చేసిన ఆర్ఆర్ఆర్, హనుమాన్ రికార్డు వ్యూస్ ని అవలీలగా దాటేస్తూ అక్కడా మైలురాళ్ళు పాతుతోంది.

# నీ చూపుతో మాయ చేయకే పిల్లా..



తొలిఅడుగు, సినిమా : తెలుగు అందం, బ్యూటీ అనన్య నాగళ్ల గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. అందం, అభినయం ఈ ముద్దుగ్మమ సొంతం. వకీల్ సాబ్ సినిమాతో ఒక్కసారిగా లైన్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం సోషల్ మీడియాకే పరిమితం అయ్యింది. కాగా, ఈ యంగ్ బ్యూటీ అనన్య నాగళ్ల గురించి స్పెషల్ గా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు వకీల్ సాబ్ మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మూవీలో చాన్స్ కొట్టేసి, స్టార్ స్టేస్ అందుకుంది. దీంతో అందరూ అనన్య కెరీర్ సెట్ అయినట్లే అనుకున్నారు. కానీ ఈ అమ్మడు ఆ మూవీ తర్వాత పొట్టేల్, తంత్ర, శ్రీకాకుళం షెర్లాక్ హెూల్మ్స్, డార్లింగ్ వంటి పలు సినిమాల్లో నటించింది. కానీ అనుకున్న స్థాయిలో గుర్తింపు రాలేదు. మరీ ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మకు వకీల్ సాబ్ తర్వాత స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు వస్తాయనుకున్నారు. కానీ అలాంటి ఆఫర్స్ ఏవీ ఈ ముద్దుగుమ్మకు రాలేదు. దీంతో చిన్న చిన్న సినిమాల్లో నటిస్తూ వస్తుంది. ఇక ఎప్పటికీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ. ఎప్పటికప్పుడు తన వరస ఫొటో షూట్‌తో కుర్రకారును ఆకట్టుకుంటుంది. తాజాగా అనన్య నాగళ్ల వైట్ అండ్ బ్లాక్ కలర్ ట్రెండీ డ్రెస్‌లో ఉన్న క్యూట్ ఫొటోస్‌ను తన సోషల్ మీడియా అకౌంట్‌లో షేర్ చేసింది. ఇందులో ఈ ముద్దుగుమ్మ చాలా స్టైలిష్‌గా క్యూట్‌గా కనిపిస్తుంది. దీంతో తన అభిమానులు, క్యూట్, బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓలుక్ వేయండి.

# రష్మికకు గుణపాఠం చెబుతారా



తొలిఅడుగు, సినిమా :ఆ మధ్య ఛావా ఆడియో ఈవెంట్లో తనది హైదరాబాద్ గా చెప్పుకున్న రష్మిక మందన్న సోషల్ మీడియాలో కన్నడిగుల ఆగ్రహానికి గురైన సంగతి తెలిసిందే. మూలాలు మర్చిపోయి ఇతర భాషలకు అంకితమైపోయిందంటూ కొందరు ట్వీట్లు పోస్టులు చేశారు. దానికి శ్రీవల్లి స్పందించలేదు కానీ తాజాగా రాజకీయ నాయకులు ఈ లిస్టులో చేరిపోతున్నారు. తాజాగా కర్ణాటక రాష్ట్రం మండ్య ఎమ్మెల్యే రవికుమార్ గానిగ రష్మిక మీద ఆగ్రహం వ్యక్తం చేస్తారు. బెంగళూరులో జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కు పిలిచినా రాలేదని, కిరిక్ పార్టీతో తొలి అడుగులు తమ రాష్ట్రం నుంచే పడ్డాయనే విషయం మర్చిపోయిందని కస్సుబుస్సుమన్నారు. కమిటీ తరఫున కొందరు పదిసార్లు కలిసి ఆహ్వానించారని అయినా సరే కర్ణాటక వచ్చేందుకు సమయం లేదని చెప్పి తప్పించుకుంది కాబట్టి ఆమెకు గుణపాఠం నేర్పించాలని పిలుపు ఇచ్చారు. మార్చి 1 నుంచి 8 దాకా జరుగుతున్న ఈ చిత్రోత్సవానికి శాండల్ వుడ్ నుంచి పేరున్న నటీనటులు ఎవరూ పెద్దగా పాల్గొనడం లేదు. దీనిపై డిప్యూటీ సిఎం డీకే శివకుమార్ సైతం గుర్రుగా ఉన్నారు. వీళ్ళలో మార్పు రాకపోతే ఏ విధంగా సరిచేయాలో కూడా తనకు తెలుసంటూ చురకలు వేశారు. ఇప్పుడు జరుగుతున్నది 16వ ఫిలిం ఫెస్టివల్. ఎన్నో అవార్డు పొందిన గొప్ప సినిమాలు, డాక్యుమెంటరీలు ఇందులో ప్రదర్శిస్తున్నారు. అయినా స్వంత ఇండస్ట్రీ నుంచే పెద్దగా సెలబ్రిటీలు రానప్పుడు ముంబై, హైదరాబాద్ షూటింగులతో బిజీగా ఉన్న రష్మిక మందన్న రాలేదని విమర్శించడం సబబు కాదని అభిమానుల వెర్షన్.

# సరికొత్తగా 'లవ్ స్టోరీ బిగిన్స్'



తొలిఅడుగు, సినిమా : 'చిన్నప్పటి నుంచి సినిమాలే లోకంగా పెరిగా. అవే నా జీవితంగా ఫిక్సయ్యా. నా జీవితంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా బోలెడు వినోదానికి రవ్వంత సందేశాన్ని జోడించి 'లవ్ స్టోరీ బిగిన్స్' పేరుతో రూపొందిస్తున్నాం. ఇది ప్రేమ కథా చిత్రాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తుంది. ఈ ఏడాదిలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది' అని కథానాయకుడు, నిర్మాత, దర్శకుడు మిథున్ చక్రవర్తి అన్నారు. వర్మ ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై మిథున్ సరసన వర్ష-శ్వేత నటిస్తున్నారు. వీరిపై చిత్రీకరించిన 'వస్తావా' అనే గీతాన్ని హైదరాబాద్‌లో ఆవిష్కంచారు. అమర్‌గీత సంగీత సారధ్యంలో శివమణి రాసిన ఈ పాటను, భవదాయిని నాగరాజ్, విద్యుత్ శ్రీనివాస్, థామస్ చిరమేల్ అలెగ్జాండర్ ఆలపించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మిథున్‌చక్రవర్తి మాట్లాడారు.

# అనోరాకు ఆస్కార్ పంట



తొలిఅడుగు, సినిమా : ప్రతిష్ఠాత్మక 97వ ఆస్కార్స్- 2025 పురస్కారాల్లో అనోరా సినిమాకు అవార్డుల పంట పండింది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్లో అట్టహాసంగా జరిగిన ఈ వేడుకలో రొమాంటిక్ కామెడీ డ్రామా 'అనోరా' ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను కైవసం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్' సినిమాలో నటనకుగానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. అనోరా సినిమాకు గాను సీన్ బేకర్ ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఎ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్' చిత్రానికి గాను జోయా సల్దానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అవార్డులను అందుకున్నారు. గత ఏడాది బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లను వసూలు చేసిన 'డ్యూన్: పార్ట్ 2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి నిరాశే ఎదురైంది. ఈ విభాగంలో 'ఐ యామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ షార్ట్ ఫిల్మ్‌గా అవార్డును సొంతం చేసుకుంది. ఇక ఈ వేడుకకు ప్రముఖ హాలీవుడ్ తారలతో పాటు సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. ఈ వేదిక వద్ద పలువురు నటీమణులు అందమైన దుస్తుల్లో హొయలు పోతూ మైమరిపించారు.

# కంగారూలను కొట్టేసి సెమీస్‌లో భారత్ చేతిలో చిత్తయిన ఆస్ట్రేలియా

**ఏడాదిన్నర క్రితం కోట్లాది మంది భారత క్రికెట్ అభిమానులకు అంతులేని ఆవేదనను మిగిల్చిన కంగారూలపై రోహిత్ సేన కసితీరా ప్రతీకారం తీర్చుకుంది. 2023 డబ్ల్యూటీసీ ఫైనల్‌తో పాటు ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో పరాభవాలకు బదులు తీర్చుకుంటూ ఆసీస్‌ను సెమీస్‌లో మట్టికరిపించింది. బౌలింగ్‌లో స్మిత్ సేనను మోస్తరు స్కోరుకే కట్టడిచేసిన టీమ్‌ఇండియా.. ఛేదనలో మొనగాడు విరాట్ కోహ్లీ, ఐసీసీ టోర్నీలలో నిలకడగా ఆడే శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ మెరవడంతో చాంపియన్స్ ట్రోఫీలో వరుసగా మూడోసారి ఫైనల్‌కు చేరుకుంది. కోహ్లీ మరోసారి కళాత్మక ఇన్నింగ్స్‌తో కంగారూలను కంగారెత్తించాడు. తక్కువ స్కోరును కాపాడుకునేందుకు ఆసీస్ కడదాకా పోరాడినా ఆ జట్టుకు పరాభవం తప్పలేదు.**

తొలిఅడుగు, దుబాయ్: బదులు తీరింది! గత రెండు ఐసీసీ టోర్నీలలో భారత కప్పు ఆశలపై నీళ్లు చల్లిన వరల్డ్ చాంపియన్స్ ఆస్ట్రేలియాపై భారత జట్టు ప్రతీకారం తీర్చుకుంది. చాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీస్‌లో భాగంగా దుబాయ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన పోరులో భారత్ 4 వికెట్ల తేడాతో నెగ్గి ఫైనల్‌కు చేరుకుంది. కంగారూలు నిర్దేశించిన 265 పరుగుల ఛేదనను రోహిత్ సేన 48.1 ఓవర్లలో పూర్తిచేసి ఈ టోర్నీలో వరుసగా మూడోసారి ఫైనల్ చేరింది. ఛేదనలో మొనగాడు విరాట్ కోహ్లీ (98 బంతుల్లో 84, 5 ఫోర్లు) మరో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌తో మెరవగా శ్రేయాస్ అయ్యర్ (62 బంతుల్లో 45, 3 ఫోర్లు), కేఎల్ రాహుల్ (34 బంతుల్లో 42 నాటౌట్, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆసీస్ తరఫున సారథి స్టీవ్ స్మిత్ (96 బంతుల్లో 73, 4 ఫోర్లు, 1 సిక్స్), అలెక్స్ కేరీ (57 బంతుల్లో 61, 8 ఫోర్లు, 1 సిక్స్) ఆదుకోవడంతో ఆ జట్టు పోరాడగలిగే స్కోరును సాధించింది. భారత బౌలర్లలో షమీ (3/48), జడేజా (2/40), వరుణ్ (2/49), అక్షర్ (1/43) ఆసీస్‌ను కట్టడి చేశారు. కోహ్లీకి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా మధ్య బుధవారం జరుగబోయే రెండో సెమీస్ విజేతతో భారత్ ఈనెల 9న టైటిల్ పోరులో తలపడనుంది.

### నిలబడ్డ కోహ్లీ, శ్రేయాస్

మోస్తరు ఛేదనలో రోహిత్ (28), గిల్ (8) త్వరగానే నిష్క్రమించినా కోహ్లీ, శ్రేయాస్ నిలబడ్డారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 91 పరుగులు జోడించి భారత విజయంలో కీలకపాత్ర పోషించారు. పాక్‌తో మ్యాచ్‌లో మాదిరిగానే కోహ్లీ.. మరో చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడు. మ్యాచ్ మ్యాచ్‌కూ భిన్నంగా స్పందిస్తున్న పిచ్‌పై కోహ్లీ, శ్రేయాస్ తమ అనుభవన్నంతా రంగరించి కంగారూలకు ఏమాత్రం అవకాశమివ్వకుండాఆడారు. రోహిత్ 7, 15 పరుగుల వద్ద కనోలి, లబూషేన్ క్యాచ్‌లు జారవిడిచినా దానిని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఫామ్‌లో ఉన్న గిల్‌ను ద్వార్షుయిస్ ఐదో ఓవర్లో క్లీన్‌బౌల్డ్ చేయగా కనోలి 8వ ఓవర్లో రోహిత్ లెగ్‌బిఫోర్‌గా నిష్క్రమించాడు. ఈ క్రమంలో కోహ్లీ, శ్రేయాస్ ద్వయం వికెట్ల పతనాన్ని అడ్డుకుంది. కనోలి 10వ ఓవర్లో రెండు బౌండరీలు బాదిన శ్రేయాస్.. జంపా, సంఘా, మ్యాక్స్‌వెల్‌ను సమర్థంగా ఎదుర్కొని పరుగులు రాబట్టాడు. మరో ఎండ్‌లో కోహ్లీ కూడా స్ట్రైక్ రొటేట్ చేస్తూ రన్ రేట్ పడిపోకుండా జాగ్రత్తపడ్డాడు. జంపా 25వ ఓవర్లో బౌండరీతో తన కెరీర్‌లో 74వ అర్ధ సెంచరీ పూర్తియింది. కానీ జంపా వేసిన 27వ ఓవర్లో శ్రేయాస్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. అక్షర్ (27) ఓ భారీ సిక్స్, ఫోర్‌తో వేగంగా ఆడేందుకు యత్నించాడు. కానీ ఎల్లీస్ 35వ ఓవర్లో ఇన్‌సైడ్ ఎడ్జ్‌తో బౌల్డ్ అయ్యాడు. కోహ్లీ, అక్షర్ నాలుగో వికెట్‌కు 44 పరుగులు జోడించారు. 39వ ఓవర్లో 200 పరుగులు మార్కును దాటి లక్ష్యం దిశగా సాగుతున్న భారత్‌ను జంపా మరోసారి దెబ్బకొట్టాడు. అతడి 43వ ఓవర్లో కోహ్లీ.. లాంగాన్ వద్ద ద్వార్షుయిస్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. కానీ అప్పటికే క్రీజులో నిలదొక్కుకున్న రాహుల్.. హార్దిక్(28), జడేజా(2 నాటౌట్) అండతో లాంఛనాన్ని పూర్తిచేశాడు.





### స్మిత్, కేరీ పోరాటం

బౌలింగ్ బలహీనంగా ఉన్నప్పటికీ పటిష్టమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న ఆస్ట్రేలియా.. భారత స్పిన్నర్ల ధాటికి తలొగ్గక తప్పలేదు. షమీ తన రెండో ఓవర్లోనే ఓపెనర్ కనోలిని డకౌట్ చేసి భారత్‌కు తొలి బ్రేక్ ఇచ్చాడు. టీమ్‌ఇండియాకు కొరకరాని కొయ్య అయిన హెడ్ (39) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. వరుణ్.. తాను వేసిన తొలి ఓవర్ (ఇన్నింగ్స్ 9వ)లో రెండో బంతికే హెడ్‌ను ఔట్ చేయడంతో మెన్ ఇన్ బ్లూ ఊపిరి పీల్చుకుంది. అయితే స్మిత్.. క్రీజులో అడ్డుగోడలా నిలబడ్డాడు. మొదట హెడ్‌తో ఆ తర్వాత లబూషేన్ (29), కేరీతో అతడు కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. స్మిత్, లబూషేన్ ద్వయాన్ని విడదీయడానికి రోహిత్.. అక్షర్, జడేజా, వరుణ్‌తో నిరాటంకంగా దాడి చేయించాడు. ఎట్టకేలకు జడేజా 23వ ఓవర్లో లబూషేన్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకుని పార్ట్‌నర్‌షిప్ బ్రేక్ చేశాడు. అదే ఊపులో జడ్డూ.. ఇంగ్లిస్ (11)నూ వెనక్కిపంపాడు. కానీ స్మిత్‌కు జతకలిసిన కేరీ భారత స్పిన్నర్లపై ఎదురుదాడికి దిగాడు. 69 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్న స్మిత్.. ఐసీసీ నాకౌట్‌లలో తానెంత విలువైన ఆటగాడో మరోసారి నిరూపించుకున్నాడు. మరో ఎండ్‌లో కేరీ.. వరుణ్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదడమే గాక కుల్‌దీప్, హార్దిక్ ఓవర్లలో రెండేసి బౌండరీలు రాబట్టాడు. స్కోరును పెంచే క్రమంలో స్మిత్.. షమీ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అవడంతో మ్యాచ్‌పై మళ్లీ భారత్ పట్టుబిగించింది. మ్యాక్స్‌వెల్ (7) ను అక్షర్ అద్భుత బంతితో బోల్తా కొట్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన ఆటగాళ్లలో కోహ్లీ (161).. పాంటింగ్ (160)ను అధిగమించాడు. ఈ జాబితాలో జయవర్దనె(218) తర్వాత కోహ్లీ రెండో స్థానంలో ఉన్నాడు.

### శివాల్కర్ మృతికి సంతాపంగా..

దేశవాళీ క్రికెట్ దిగ్గజం పద్మాకర్ శివాల్కర్(84) మృతికి సంతాప సూచకంగా ఆస్ట్రేలియాతో సెమీస్ మ్యాచ్ సందర్భంగా టీమ్‌ఇండియా క్రికెటర్లు నల్లని బ్యాండ్లు ధరించి బరిలోకి దిగారు. ఈ విషయాన్ని బీసీసీఐ ఒక ప్రకటనలో పేర్కొంది. వయసు సంబంధిత కారణాలతో శివాల్కర్ ఈ మధ్యే తనువు చాలించిన సంగతి తెలిసిందే. ముంబై తరఫున 124 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లాడిన లెఫ్టార్మ్ స్పిన్నర్ శివాల్కర్ 589 వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియాపై అద్భుత విజయం సాధించిన టీమ్‌ఇండియాకు అభినందనలు. చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్. టైటిల్ పోరులో టీమ్‌ఇండియాకు బెస్టాఫ్ లక్. మరొక్క అడుగుతో కప్‌ను తిరిగి దేశానికి తీసుకురండి. అద్భుతమైన ఆటతీరు, సంకల్పం కనబరిచిన కోహ్లీ ఇన్నింగ్స్ చిరస్మరణీయం.

### హరీశ్‌రావు, మాజీ మంత్రి

ఐసీసీ నిర్వహించే అన్ని టోర్నీలలో జట్టును ఫైనల్ చేర్చిన తొలి సారథి రోహిత్. అతడి సారథ్యంలో భారత్ డబ్ల్యూటీసీ చాంపియన్‌షిప్ (2023), వన్డే ప్రపంచకప్ (2023), టీ20 వరల్డ్ కప్ (2024), చాంపియన్స్ ట్రోఫీ (2025)లో ఫైనల్ చేరింది.

### సంక్షిప్త స్కోర్లు

ఆస్ట్రేలియా: 49.3 ఓవర్లలో 264 ఆలౌట్ (స్మిత్ 73, కేరీ 61, షమీ 3/48, జడేజా 2/40)బీ భారత్: 48.1 ఓవర్లలో 267/6 (కోహ్లీ 84, శ్రేయాస్ 45, జంపా 2/60, కనోలి 1/37)

# బాబర్, రిజ్వాన్‌పై వేటు



తొలిఅడుగు, లాహోర్: స్వదేశంలో జరుగుతున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఘోరంగా విఫలమై లీగ్ దశలో ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండానే నిష్క్రమించిన పాక్ జట్టులో భారీ మార్పులకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) శ్రీకారం చుట్టింది. ఈనెల 16 నుంచి న్యూజిలాండ్‌తో జరుగబోయే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు గాను ఆ జట్టు సారథి మహ్మద్ రిజ్వాన్‌తో పాటు స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్‌పై వేటు వేసింది. గత కొంతకాలంగా పొట్టి ఫార్మాట్‌లో ఈ ఇద్దరూ మరీ నెమ్మదిగా ఆడుతూ తీవ్రస్థాయిలో విమర్శలెదుర్కొంటున్నారు. చాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడిన రెండు మ్యాచ్‌లలో అదే ఆటతీరుతో విఫలమైన నేపథ్యంలో పీసీబీ కఠిన చర్యలకు ఉపక్రమించింది. రిజ్వాన్‌ను టీ20ల నుంచి తప్పించిన పీసీబీ.. యువ బ్యాటింగ్ ఆల్‌రౌండర్ సల్మాన్ అలీ అఘాకు సారథ్య బాధ్యతలు అప్పగించింది. చాలాకాలం తర్వాత షాదాబ్ ఖాన్ జట్టులోకి రాగా అతడికి వైస్ కెప్టెన్సీ దక్కింది. అయితే టీ20లలో స్థానం దక్కించుకోలేకపోయినా వన్డేలలో మాత్రం రిజ్వాన్, బాబర్ తమ స్థానాలను నిలుపుకున్నారు. కానీ స్టార్ పేసర్లు హరీస్ రౌఫ్, షహీన్ షా అఫ్రిది వన్డే జట్టుకు ఎంపిక కాలేదు. హెడ్‌కోచ్ అకీబ్ జావేద్‌పై వేటు పడుతుందని ఊహాగానాలు వినిపించినా పీసీబీ మాత్రం అతడిని కొనసాగించింది.

# ఛేజింగ్‌లో అత్యధిక రన్స్ చేసిన ఆటగాళ్లు వీళ్లే.. టాప్-3లో ముగ్గురూ ఇండియన్సే..!

తొలిఅడుగు, : వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్‌లలో ఛేజింగ్‌లో అత్యధిక రన్స్ చేసిన ఆటగాళ్ల జాబితాలో టాప్-3 లో ముగ్గురూ భారతీయులే ఉన్నారు. ఈ జాబితాలో 8,720 పరుగులతో అగ్రస్థానంలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కొనసాగుతున్నాడు. రన్ మెషిన్ విరాట్ కోహ్లీ ఆ తర్వాత స్థానంలో ఉన్నాడు. కోహ్లీ ఛేజింగ్‌లో 8000 పరుగుల మైలురాయిని దాటాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న సెమీ ఫైనల్ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 8 వేల పరుగుల మైలురాయిని దాటాడు. కోహ్లీ తర్వాత 6,115 పరుగులతో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మూడో స్థానంలో కొనసాగుతున్నారు. ఆ తర్వాత స్థానాల్లో శ్రీలంక స్టార్ బ్యాటర్ సనత్ జయసూర్య (5,742 పరుగులు), దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ జాక్వెస్ కలిస్ (5,575 పరుగులు) ఉన్నారు.

